మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం | 14 | ఆగస్టు | 2023 | పేజీలు : 6

## మీసేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి మంత్రి హరీష్ రావు హామీ

**నల్గొండ – ఆగష్టు 13( మనం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర తెలంగాణ మీసేవ రాష్ట్ర ఆపరేటర్ల ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే అతిథి గృహంలో మంత్రి హరీష్ రావును కలిశారు మీసేవ ఆపరేటర్లు పడుతున్న సమస్యలపై మంత్రి హరీష్ రావుకు వివరిస్తూ వినతి పత్రం ఇచ్చారు .. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఐటీ మినిస్టర్ కి తారక రామారావు తో మాట్లాడి మీ సేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నల్గొండ నుండి మీసేవ ఆపరేటర్లు టి.ఎం.ఎస రాష్ట్ర అధ్యక్షుడు గందే నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ ఎర్రోళ్ల బాలరాజు, ఆర్జె కాక , అబ్దుల్ రహీం ,నారాయణ , ఫెరోజ్ మద్దికుంట శ్రీకాంత్, నవీన్, చందు, నగేష్,



ఆడెపు మహేష్ మహేందర్, శ్రీకాంత్, వెంకట్ ,మహేశ్వర్ రెడ్డి,తోటశ్రీకాంత్ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బతుకు బండి సాగెదెలా...?

- కష్టాల్లో మధ్య తరగతి కుటుంబాలు
- భారముగా మారిన నిత్యావసర ఖర్చులు
- నెల వారీగా సంపాదిస్తున్న సరిపోని కుటుంబఖర్చులు
- మిగలని సంపాదన...అప్పులలో మధ్య తరగతి కుటుంబాలు




**అడవిదేవులపల్లి, ఆగస్టు 13, (మనం న్యూస్ ):**
బాధలను ఓర్చుకుంటూ..బాధ్యతలను నెరవేర్చుతూ..బయటికి ఎప్పుడూ నవ్వుతూ.. బతికే గొప్ప జీవన నటుడు మధ్య తరగతి మనిషి .అలాంటి మధ్య తరగతి కుటుంబాలకు ఇంట్లోతినే ఉప్పు కన్న...తీరని అప్పులే ఎక్కువగా ఉంటాయి ..!! అప్పులతో సతమతమవుతున్న మధ్య తరగతి కుటుంబాలు – బ్రతకడం కోసం ఇంట్లో ఉండాలో బతుకు దెరువు కోసం బయటకు వెళ్ళాలో అర్థం కాకుండ ఉంది ప్రస్తుతం మధ్య తరగతి వాళ్ళ పరిస్థితి.మధ్య తరగతి కుటుంబాల జీవనం నానాటికీ దుర్భరంగా మారుతోంది. పెరుగుతున్న ఖర్చులతోపాటు నిత్యావసరాల ధరల పెరుగుదలతో మధ్య తరగతి ప్రజలు తమ బతుకు బండి ఎలా నడుస్తుందో అర్థం కాక సతమతమవుతున్నారు .ప్రవేటు, తదితర రంగాలలో పనిసెస్తూ,చాలి చాలని నెల వారీ వేతనాలు,మరికొందరు చిన్న వ్యాపార రంగములో నైనా

వివరాలు 7లో...

## ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు పడేలా చూడాలి : మంత్రి



**సూర్యాపేట ఆగస్టు 13 మనం ప్రతినిధిః**
ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు సమృద్ధిగా పడాల ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ బోనాల వేడుకలో మంత్రి దంపతులు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అమ్మవారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని, ఆమె దీవేనలతో సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని సంస్క ృతి సాంప్రదాయాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి కరుణతో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



**ఊర ముత్యాలమ్మను దర్శించుకున్న నాయకులు**
పట్టణంలోని ఊర ముత్యాలమ్మ బోనాల ఆదివారం నిర్వహించిన వేడుకలో జిల్లాలోని పలు పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, బిజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్, అరుణ్‌రావులు, వివిధ పార్టీల నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## నాడు తెలంగాణ కోసం.. నేడు తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బొమ్మరబోయిన కేశవులు

- నీళ్లు, నిధులు, నియమకాల్లో ప్రజలను చైతన్యవంతం చేసిన ఘనుడు
- రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఢిల్లీలో ధర్నా చేసిన వీరుడు
- జిల్లాలో ఫ్లోరైడ్ నిర్మూలనకు కృషి చేసిన కేశవులు
- సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైనం
- సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు





**నల్గొండ,ఆగస్టు 13 (మనం ప్రతినిధి) :**
నాడు తెలంగాణ కోసం ఉద్యమం చేసి...నేడు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామి అవుతూ ప్రజలకు సేవ చేస్తున్నారు డా. బొమ్మర బోయిన కేశవులు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ గా కొనసాగుతూ సమాచార హక్కు చట్టం పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు.నల్గొండ జిల్లా కు చెందిన డా. బొమ్మర బోయిన కేశవులు పూర్తి చేశారు. నల్గొండ జిల్లా కేంద్రం లో నివాసం ఉంటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన స్వగ్రామం చండూర్ మండలం కస్తాల గ్రామం. 2006 నుంచి 2009 సంవత్సరం వరకు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థుల కోరికతో తన వృత్తికి రాజీనామా చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009లో తెలంగాణ జెఏసి కో–ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. విద్యార్థుల తో మమేకమై ఉద్యమాన్ని ఉధృతం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాటి ఉద్యమ నేతల కార్యాచరణను అమలు చేస్తూ తెలంగాణ రైల్ రోకో, సకలజనుల సమ్మె, తెలంగాణ ఐక్యవేదిక, మిలియన్ మార్చ్, సడక్ బంద్,తెలంగాణ విద్యావంతుల వేదికలో వివిధ ప్రముఖులతో మమేకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. అటు జనం ను, విద్యార్థులను ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చైతన్యం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఉద్యమంలో పాల్గొంటునే 2009లో సమాచార హక్కు పరిరక్షణ సమితి (%ంష్ట్రజూం%) సంస్థను ప్రారంభించారు. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ నెంబర్ 100/2016 సంస్థను ప్రారంభించి సమాచార హక్కు పరిరక్షణ సమితి (%వాన్రూూ%)జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల లో నివసెంచే ప్రజలకు, నిరక్షరాస్యులకు సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం వచ్చేలా చేశారు.

ఈ విధంగా పెద్ద ఎత్తున పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల 2016వ సంవత్సరంలో %ంష్ట్రజూం% కమిటీ సభ్యులు డ్రా . కేశవులు ను ఆర్టిఐ ఆక్ట్ (%వాన్రూూ%)స్టేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ సమయం నుంచి సంస్థను వివిధ జిల్లాల్లో కార్యాలయాలు మరియు కమిటీ లు ఏర్పాటు చేశారు.2016 లో తెలంగాణ వికాస సమితిలో సభ్యునిగా కొనసాగుతూ తద్వారా ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించారు.

2019 జనవరి 26న రోజున సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ డా. బొమ్మ ర బోయిన కేశవులు ను నేషనల్ ఛైర్మెన్ గా బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని..

2లో...

# హుజూర్‌నగర్ గృహలక్ష్మీ పథకానికి వచ్చిన దరఖాస్తులు 14612

**హుజూర్‌నగర్,ఆగస్టు13,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా సొంతస్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 3లక్షల రూపాయలు సహాయం అందించే కార్యక్రమం చేపట్టింది. ఈనెల 9-12 నుండి దరఖాస్తులు స్వీకరించగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలతో పాటు మండలాల నుండి లబ్దిదారులు గృహలక్ష్మీ పథకానికి 14612మంది దరఖాస్తులు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో 1038, హుజూర్‌నగర్ మండలంలో1010, గరిడేపల్లి మండలంలో 2956, నేరేడుచర్ల మండలంలో 1460, నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో 741, పాలకీడు మండలంలో 1602, మఠంపల్లి మండలంలో 2567, మేళ్ళచెర్వు మండలంలో 1741, చింతలపాలెం మండలంలో 1497 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్లు, మండల తహాశీల్దార్లు తెలిపారు. గృహలక్ష్మీ పథకం క్రింద ప్రతి నియోజకవర్గానికి 3000ఇండ్లు కేటాయించినట్లు ప్రభుత్వ ప్రకటించగా లబ్దిదారులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు. వచ్చే నెల లబ్దిదారులను ప్రకటించి 3విడతలలో గృహలక్ష్మీ పథకం క్రింద




ఎంపికైన లబ్దిదారులకు లబ్దిదారుల ఎకౌంట్‌లలో డబ్బులు జమ చేయనున్నారు.

# ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలన్నదే కేసీఆర్ లక్ష్యం

**నడిగూడెం, ఆగస్టు13(మనం న్యూస్):** తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రజలకు వైద్యస ఏవలు అందుబాటులో తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇటీవల మండలకు కేటాయించిన నూతనంగా 108 అంబులెన్స్ ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్యసిబ్బంది 24గంటల అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో




ఎంపీపీ యాతాకుల జ్యోతిబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్,పీఏసీఎస్ ఛైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, దేవబత్తిని సురేష్, ప్రసాద్, పాలడుగు ప్రసాద్, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, వీరస్వామి, నాయకులు వెంకన్న, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, పుల్లయ్య, జలీల్ అహ్మద్, బోనగిరి ఉపేందర్, గంగరాజు, వీరబాబు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాలతో బీజేపి



**తిరుమలగిరి ఆగస్టు 13 మనం న్యూస్:** మండల కేంద్రంలో బాజాపా ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కర్యావర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మాట్లడుతూ..... దేశ స్వాతంత్ర్యం కొసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడం సంతోషమన్నారు. ప్రజలందరు ఆ మహనీయుల స్పూర్తితో ముందడగులు వేయాలని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పై జాతీయ జెండాను ఎగురవేయాలని కొరారు. ఈ ర్యాలీలో ఆ పార్టీ నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడాలి




**నడిగూడెం, ఆగస్టు13(మనం న్యూస్):** గ్రామీణ వైద్యులు వైద్య వృత్తిని కొనసాగిస్తున్న గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మినర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్‌హాల్ నందు గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఎ. శ్రీరాములు అధ్యక్షతన గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. సమావేశనందు ఇటీవల నూతనంగా ఎన్నుకున్న గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.ముఖ్య అతిధిగా ఖమ్మం కార్తికేయ హాస్పట్ డాక్టర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తమ వైద్యశాల నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ వైద్యులు ఉపయోగించుకోవాలని కోరారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ కాళాకారుడు ప్రజా యుద్ద నౌక గద్దరుకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఉపాధ్యాక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి వి. సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుస్వామి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# నాడు తెలంగాణ కోసం.. నేడు తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బొమ్మరబోయిన కేశవులు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని నేను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరియు హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద కూడా నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు మరియు ప్రముఖులు విద్యావేత్తలు వివిధ ప్రజాసంఘాల నాయకులు మరియు రాష్ట్ర ప్రభుత్వ నాయకులు పలువురు మంత్రులు హాజరై సంఘీభావం తెలిపారు.

**సేవ కార్యక్రమాలు**

ఆర్టిఐ ఆక్ట్ (%ూనూా%)ఏర్పాటు ద్వారా వివిధ ఐఏఎస్ ఐపీఎస్ అండ్ జ్యుడీషియల్ ఆఫీసర్స్ మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆర్టిఐ ఆక్ట్ (%ూనూా%)తో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వారి సహాయ సహకారాలతో వారం లో ఒక రోజు వెసులు బాటును చూసుకుని ఒకరోజు వివిధ విశ్వవిద్యాలయాలకు మరియు కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సమకాలీన అంశాలను వివరించారు. ఈరోజుల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల జరుగుతున్న లాభనష్టాలను గురించి మరియు నిరక్షరాస్యత వల్ల కలిగే ఇబ్బందుల గురించి వ్యసనాలకు బానిస కావడం వల్ల జరిగే ప్రమాదాలు గురిటంచి ఈరోజు దేశంలో పెరుగుతున్న వృద్ధాశ్రమ లకు గల కారణాలు గురించి తెలియజేస్తూ చైతన్యం చేస్తున్నారు. మన పూర్వికులు మరియు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, మరియు మహనీయుల గొప్పతనం గురించి. వారీ వర్ధంతి మరియూ జయంతుల సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీలు నిర్వహించి వారి గొప్పతనం. జీవిత చరిత్ర ను తెలియ జేస్తున్నరు. వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించాలని చాటుతున్నారు. తల్లిదండ్రులకు పేరు ప్రతష్ఠలు తెచ్చే విధంగా ఉండేలా వివిధ ప్రముఖులతో సమావేశాలు ఏర్పరుస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం వైదిక్ యోగ పీట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహిస్తూ యోగా ద్వారా జరిగే సత్ ప్రయోజనాలు తెలుసుకునేలా వివరిస్తున్నారు.

జలసాధన సమితి ఆధ్వర్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే విధంగా ఉద్యమిస్తూ మా యొక్క జిల్లాలోని ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించడానికి జలసాధన సమితిలో దుచర్ల సత్య నారాయణ తొ పాటు. ముఖ్య కార్యానిర్వహణ వ్యక్తిగా ఉండి ఫ్లోరైడ్ సమస్యను నిర్మూలించే విధంగా ప్రభుత్వ పెద్దలకు తెలియజేసి అట్టి సమస్యను ప్రభుత్వ సహాయ సహకారంతో నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషించి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడంలో తన వంతు కృషి చేశారు.

ఎలక్షన్ వాచ్ కమిటీ కన్వీనర్ గా ఉండి ఓటు హక్కు పై ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేస్తు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియస్తు అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించి ప్రజలను ప్రలోభలకు గురిచేస్తు మద్యం డబ్బు మరియు ఇతర వాటినీ ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో మహిళా సాధికత ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వరకట్న వేధింపులు లైంగిక దాడులు బాల్యవివాహాలు ఏ విధంగా తిప్పి కొట్టాలో అనే విషయాలను తెలియజేస్తూ వారికి నేటి ప్రభుత్వం ఇచ్చే పలు పథకాల గురించి మరియు రాయితీల గురించి అవగాహన కల్పిస్తూ చైతన్యం చేస్తున్నారు. చట్టసభల్లో కలిగియున్న రిజర్వేషన్ల గురించి క్లుప్తంగా వివరిస్తూ రిజర్వేషన్ ఫలాలు అందుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.

లయన్స్ క్లబ్ మరియు ఫ్రెండ్స్ క్లబ్ అనే స్థానిక ఎన్జీ కళాశాల విద్యార్థుల ఆర్గనైజేషన్ కు సలహాదారుడుగా ఉంటూ కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి నిత్యవసర వస్తువులను మరియు మందులను అందజేశారు. అమ్మ నాన్న వృద్ద ఆశ్రమంకు అడ్వైసర్ గా ఉంటు అందులో ఉండే వృద్ధులకు చేయూతనిస్తూ వారికి నిత్యం అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన నిత్య అవసర వస్తువులను సమకూరుస్తు . అన్నపూర్ణ సేవా



సమితి ద్వారా వారికి అందే విధంగా తోడ్పడ్డాను

యువ సంఘర్షణ సమితి అనే స్వచ్ఛంద సేవ సంస్థ కి అడ్వైజర్ గా ఉంటూ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలతో చెలగాడమాడుతున్న మద్యపానం మాదకద్రవ్యాలను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండేలా విద్యార్థి దశలో జీవితంలో వచ్చే సమస్యలను తెలియజేస్తూ జీవితం పై వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థికి ఉన్నతమైన స్థితిలో ఉండేలా సహాయ సహకారాలు అందించాము . సమాజం కోసం నా వంతు కృషిగా నేను నిర్వహిస్తున్న బాధ్యతలను గుర్తించి ప్రభుత్వం నాకు వివిధ రకాల సేవ అవార్డులను అందించినందుకు సంతోషిస్తున్నాను. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకు డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు**

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం అవార్డ్, బెస్ట్ నేషనల్ ఇండియన్ (ఆర్ టి ఐ) యాక్టివిస్ట్ అవార్డులు, తెలంగాణ ఉద్యమ కారుల అవార్డ్ తో సత్కరించారు. అదే విధంగా రాష్ట్రంలోనూ జిల్లా స్థాయిలో వివిధ సేవా సంఘాల ద్వారా పలు ప్రశంసా పత్రాలను పొందారు. ప్రతి నిత్యం ప్రజల మధ్య, ప్రజల కోసం కృషి చేస్తూ గల్లి నుంచి ఢిల్లీ వరకు అవగాహన కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న డా .బొమ్మర బోయిన కేశవులు అందరికీ ఆదర్శప్రాయుడు.

## ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

### -ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్,ఆగస్టు 13,(మనం న్యూస్):**బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓగోడు గ్రామ సర్పంచ్ అబ్బగొని విజయలక్ష్మి శ్రీనివాస్ మరియు గ్రామా శాఖ అధ్యక్షుడు చిట్టిపాక సైదులు ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు శాతరాజు రమణ, కోనేటి యల్లమ్మ రాములు, చింత శేఖర్, చింతపల్లి జానయ్య మరియు చిట్టిపాక రాజు, ఆవుల శివరాజు యాదవ్, దాసరి లక్ష్మణ్, అక్కినపల్లి అనిల్, కోనేటి రాములు, చింత సిరయ్య, అక్కినపల్లి పిచ్చయ్య, చిట్టిపాక అంజయ్య, శ్రీనాధ్ ,బట్టు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లోడే రమేష్, మార్కెట్ డైరెక్టర్ పల్లెబోయిన స్కైలాప్, బాషాపాక సతీష్, చెట్టుపల్లి అంజయ్య, చిట్టిపాక శ్రీనివాస్, చిట్టిపాక్ విజయ్ కుమార్, బోడ జ్యోతి,గద్దపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా పూర్వ అభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి



**చింతపల్లి ఆగస్టు 13( మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ పూర్వ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) లో సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో తెదేపా జెండాను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఐటీ రంగాన్నీ స్థాపించి ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ఘనత అతనికే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేసీఆర్ కుటుంబ పరిపాలనకు చరమ గీతం పాడాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో లిదేవరకొండ నియోజకవర్గం ఇంఛార్జి వస్కుల కృష్ణయ్యలి లిమండల పార్టీ అధ్యక్షుడు యాచారం రవీందర్ గౌడ్, అమరేందర్ రెడ్డి,ఉప్పల రమేష్, సంతోష్,సీత సీతారాములు యాదవ్,కుకాడల శ్రీను,దొడ్డి శ్రీను,మల్లయ్య,యాదగిరి చారి ,జీడియ్య ముదిరాజ్,పెద్దయ్య, నర్సింహ, లస్కర్‌లి జంగిర్,ముత్యాలు, యాదయ్య, లిడా"విజయ్ కుమార్, లాలూ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మిట్ట శ్రీనివాస్ రెడ్డీకి నివాళులు

**త్రిపురారం, ఆగస్టు 13 మనం న్యూస్** త్రిపురారం మండలం మేరీ మట్టి



మేరా దేశ్‌లి కార్యక్రమం లో భాగంగా ఈ రోజు త్రిపురారం మండలం కోణతాలపల్లి గ్రామానికి చెందిన కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన మిట్ట శ్రీనివాస్ రెడ్డీ తల్లిదండ్రులను భారతీయ జనతా పార్టీ నాగార్జున సాగర్ నియోజక వర్గ ఇంఛార్జి కంకణాల నివేదిత రెడ్డీ శాలువా తో సన్మానం చేశారు అలాగే కీర్తి శేషులు మిట్ట శ్రీనివాస్ రెడ్డీ విగ్రహనికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జిలు జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి న్షాయణరెడ్డి, పెద్దవూర మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు చెన్నం గంగా త్రిపురారం మండల అధ్యక్షుడు నర్సింగ్ యాద`గిరి గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, కొణతాలపల్లి బూత్ అధ్యక్షు లు సర్నాల నగేష్, మండల అధ్యక్షుడు కనకంటి గోవర్ధన్, కంప సాగర్ బూత్ అధ్యక్షులు అవిరెండ్ల జానయ్య, మట్టపల్లి యాదగిరి,శ్రీను, నర్సింగ్ సైదులు, మరియు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరగింది.

## విద్యార్థుల ఉన్నత లచదువులకు ఆసరా

### ఆదివాసి జాతీయ కోఆర్డినేటర్‌లినేనావత్ కిషన్ నాయక్



**పెద్ద అడిశర్లపల్లి ఆగష్టు14,(మనం న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని పి.ఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మద్దిమడుగు చంటి వరంగల్ లో చదువుకుంటున్నాడు. చంటి చదువుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ తెలవడంతో వెంటనే స్పందించి రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు.

### ఉప్పలమ్మ తల్లి లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షులుగా గంజి యాదగిరి

నల్గొండ- ఆగస్టు 13 (మనం న్యూస్) ఉప్పలమ్మ తల్లి లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షుడు గంజి యాదగిరి ఎన్నికైనారు. గంజి యాదిగిరి 96 ఓట్లు రాగా 46 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తాను మూడోసారి ఉప్పలమ్మ తల్లి లైట్ మోటార్ వెహికల్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారని అన్నారు. ప్రైవేట్ వాహనాల , ప్రైవేటు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మంచాల రాము,జహంగీర్, నారబోయిన రాజా శేఖర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

# గంజాయి ప్రియులు అరెస్టు

### - సరిహద్దుల్లో పట్టుబడిన గంజాయి



**నాగార్జునసాగర్ ఆగస్టు 13 మనం న్యూస్:** గంజాయితో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయపురి టౌన్ సి ఐ కె.బిసన్న తెలిపిన సమాచారం ప్రకారం శనివారం సాయంత్రం పైలాన్ కాలనీ లోని అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా విజయపురి టౌన్ ఎస్ఐ ఎస్ సంపత్ గౌడ్, తమ పోలీసు సిబ్బంది జావేద్, కిరణ్ లతో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మాచర్ల నుంచి నాగార్జునసాగర్ వైపు హొండా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారణ చేయగా వారు షేక్ మీర్జా వలి (21),వృత్తి వెల్డర్, మరో వ్యక్తి షేక్ యసఫ్ (35), వృత్తి పెయింటర్ అని వీరి స్వస్థలం మిర్యాలగూడ అని తెలియచేయడం జరిగిందని, వీరికి గత కొంతకాలంగా గంజాయి తాగే అలవాటు ఉండటంతో శనివారం మాచర్లకు వెళ్లి అక్కడ బస్టాండ్ ఏరియా లో ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర 160 గ్రాముల గంజాయిని మూడు వేల రూపాయలకు కొనుగోలు చేసి దానిని వారి ద్విచక్ర వాహనం సీటు కింద పెట్టి తీసుకువెళుతున్న సమయంలో పట్టుకోవటం జరిగిందని తెలిపారు. వెంటనే ఎస్ఐ సంపత్ గౌడ్ వారి వద్ద గల గంజాయిని, బైక్ ని,మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈకేసు కు సంబంధించిన పూర్వాపర వివరాలను దర్యాప్తు చేపట్టి అరెస్టు చేయబడిన నేరస్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. గంజాయి నేరస్థులను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరి చిన ఎస్సై సంపత్ గౌడ్ ను, పోలీసు సిబ్బందిని సిఐ అభినందించారు. అదేవిధంగా యువత గంజా యికి బానిసై భవిష్యత్తుని నాశనం చేసుకో వద్దని, ఎవరైనా గంజాయి సేవించినా,రవాణా చేసినా అట్టి వారి సమాచారం పోలీస్ వారికి తెలియ జేయాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో కొందరు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై తిరుగుతూ అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడు తున్నారని అలాంటి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

# సాగర్ లో పర్యాటకుల జల సందడి

**నాగార్జునసాగర్ ఆగస్టు 13 మనం న్యూస్ :** శని, ఆదివారాలు రెండు రోజులు సెలవులు కావడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరెందుకు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారం పర్యాటకుల జల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి వచ్చా రు. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృహం వెనక ఉన్న లాంచీ స్టేషన నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు వెళ్లేందుకు పర్యాటకులు ఆసక్తి కనబర్చారు. రెండు రోజులు సెలవులు, అందులో ఆదివారం కావడంతో విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు.



## గ్రూప్ 2 పరీక్ష వాయిదా బిఎస్పి పోరాట ఫలితమే: గ్యార శేఖర్



**చిట్యాల, ఆగస్ట్ 13 (మనం న్యూస్ ):** నిరుద్యోగులకు ఎప్పుడు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని, గ్రూప్ 2 పరీక్ష వాయిదా బహుజన్ సమాజ్ పార్టీ పోరాట ఫలితమేనని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గ్యార శేఖర్ అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి నిరుద్యోగులంతా బహుజన సమాజ్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సలహాదారుడు జిట్టా నరసింహారాజ్, పట్టణ అధ్యక్షుడు ఔరేండి ప్రశాంత్, అన్ని మల్ల సైదులు, పాల్గొన్నారు.

# కోదాడకే తలమానికం ఎర్రవరం గ్రామం

## :దూలగుట్టపై స్వయంభుగా వెలిసిన బాల ఉగ్ర నరసింహ స్వామి
## :దాతల సహకారం ఎంతో అవసరం:డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,ఆగష్టు 13మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా మారిన ఎర్రవరం గ్రామం ఎర్రవరం దూలగుట్టపై స్వయంభుగా వెలిసిన బాల ఉగ్ర నరసింహ స్వామి ఈ దేవాలయానికి దాతల సహకారం ఎంతో అవసరం అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. ఆదివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా కోదాడ మండల పరిధిలోని కూచిపూడి తండ, కూచిపూడి గణపవరం ఎర్రవరం రామలక్ష్మి పురం బిక్య తండ గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. అనంతరం ఎర్రవరంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల నుంచి ఎర్రవరం గ్రామానికి పోటెత్తుతున్న భక్తులు ఈ దేవాలయ కమిటీ సభ్యులు సహకారంతో వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు కానీ వారి వల్ల కావడం లేదు కావున ఆ దేవాలయానికి దాతలు సహకారం ఎంతో అవసరం ఉందని అన్నారు. ఇక్కడకు వస్తున్న భక్తులకు ఉండటానికి సరైన వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కావున భక్తులకు తక్షణ అవసరాలు కు సంబంధించిన వాటిని ఏర్పాటు చేయాలి భక్తులకు ఉండటానికి షెడ్లు మహిళలకు వికలాంగులకు ప్రత్యేక దర్శనాన్ని కల్పించాలి గుట్ట పైకి ఎక్కటానికి సరైన రోడ్డు లేక భక్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సౌకర్యాలు అన్ని మంచిగా ఏర్పాటు చేయాలని అన్నారు.భక్తులకు ఇబ్బంది కలగకుండా వెడల్పు రోడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,వీరయ్య, వెంకటేశ్వర్లు, పుల్లారావు, నాగేశ్వరరావు మధుబాబు,తోట కమలాకర్, వెంకటేష్ బాబు,జానకి రాములు, శంకర్, నవీన్,కతిమాల వెంకన్న, చంద్రకళ, గౌతమి, కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు, ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా, సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలి లక్ష్మి,సునీత,రమణి,నవీన్, అభినవ్,పవన్,నందు,చంటి పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి... కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు



**వేములపల్లి ఆగస్టు 13( మనం న్యూస్ ):** వేములపల్లి మండలంలో విలేకరులుగా పని చేస్తున్న దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా వారిని శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యని ఆయన ఖండించారు. ఇళ్ల స్థలాల కోసం వేములపల్లి,బుగ్గబాయిగూడెం శివారులో అద్దంకి నార్కట్పల్లి రహదారికి పక్కన గంగమ్మ గుడికి ఎదురుగా రాళ్లగుట్ట సర్వే నెంబర్ 652లో ఒక ఎకరం 20 గుంటల భూమిని ఎమ్మార్వోకేటాయించారు. ఇట్టి భూమిలో విలేకరులందరూ కలిసి తమ స్వంత ఖర్చులతో బాగు చేయించుకుంటుండగా యాదవ సోదరులు వారిపై దాడి చేసి కులం పేరుతో దూషించటం అప్రజాస్వామిక చర్య అన్నారు. సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు స్పందించి దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికైనా సిద్ధమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం

- ఉపాధ్యాయులను సన్మానించిండం ఎంతో సంతోషం
- ఘనంగా 25 సంవత్సరాల జూబ్లీ వేడుకలు



**నల్గొండ - ఆగష్టు 13( మనం న్యూస్ ) :** నల్గొండ పట్టణంలోని చర్లపల్లి 1998-1999 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుపుకోవటం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన గురువులు హెడ్ మాస్టర్ లింగయ్య , శకుంతల మేడమ్,శశికళమేడమ్, ఆనంద్, అమర్ ,వీరయ్య సార్లని శాలువా ,బోకేలతో మరియు మోమెంటాలతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుండి విజయవంతం చేసిన మిత్రులు ఖలీం, శివశంకర్. సైదులు,జానీ , జాన్ రెడ్డి, రేణుక,కల్పన,రాధ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ఆగష్టు 13(మనం న్యూస్ ):**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 9వ వార్డు కి చెందిన అంతటి వెంకటరమణ మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన అంతటి.పారిజాత నర్సింహ.ఇట్టి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ప్రతీ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలి : పల్లపు బుద్ధుడు

**చిట్యాల, ఆగష్టు 13(మనం న్యూస్ ):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెపి నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు హర్ ఘర్ తిరంగా ప్రతీ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలి అనే నినాదంతో తన ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా ఇట్టి కార్యక్రమాలు భారతదేశం వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ప్రతి భారతీయుడు జాతీయ జెండాను ఎగురవేసి తన ఔన్నత్యాన్ని చాటుకోవాలని తెలియ జేశారు.తిరంగా యాత్ర లో భాగంగా బైక్ ర్యాలీలు తీసి, ప్రతి ఒక్కరు జాతీయ జెండాలు కనిపించే విధంగా మనందరం దేశభక్తిని చాటాలన్నారు. హర్ ఘర్ తిరంగా యావత్తు భారతదేశ పండుగ జరుపుకోవాల్సిన సందర్భం కాబట్టి ప్రతి ఒక్కరం ఈ జాతీయ జెండా పండుగ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



**చిట్యాల, ఆగష్టు 13(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలోని 2 వార్డ్ సుందరయ్య నగర్ లో గత కొన్ని రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలు పడి ఉండటాన్ని తెలుసుకొని ఎల్లమ్మ గుడి నుండి సుందరయ్య నగర్ కాలనీ వరకు మట్టి పోయించి చదును చేయించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. చైర్మన్ కాలనీవాసులతో మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు పాములు ,తేళ్లు ,క్రిమి కీటకాలతో, కరెంటు వైర్లతో, జాగ్రత్తగా ఉండాలని మన ఇండ్ల ముందున్న, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ , సిల్వేరు శేఖర్ , జిట్టా చంద్రకాంత్, గండమల్ల శంకర్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని స్థానికులను కోరిన దైద రవీందర్



**నకిరేకల్,ఆగష్టు 13,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో స్థానికుల తో మార్నింగ్ వాక్ చేస్తు వారితో మమేకమై కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు అందజేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ - గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బల నరసింహ రెడ్డి,యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , వంటెపాక నక్షత్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక



**గుండాల,** మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం రోజున డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరినారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా సబ్బండ వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని కెసిఆర్ లాంటి నాయకుడు మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలన్న సంకల్పంతో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మ చిన్నపరెడ్డి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బొంగు శ్రీశైలం రవీందర్ చెరుపల్లి సిద్ధులు వీరస్వామి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉప సర్పంచ్



**భువనగిరి, ఆగస్టు 13 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ వారు నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 99వ ఉచిత వైద్య శిబిరాన్ని కేసారం గ్రామం నందు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ చావా రాజ్ కుమార్ చాలా చిన్న వయసులో గొప్ప సంకల్పాన్ని ఏర్పరచుకొని 99 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం మామూలు విషయం కాదని నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎంతో కృషి పట్టుదల కావాలని ఈ సందర్భంగా వారిని అభినందించారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరం నందు బిపి, షుగర్, నరాల బలహీనత, ఎముకల దృఢత్వం, మరియు లివర్ స్కానింగ్ పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ వంటి పరీక్షలు నిర్వహించడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, బయట 5-6 వేల రూపాయల ఖర్చు గల పరీక్షలను ఇక్కడ ఫ్రీగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలు అందరూ కూడా సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాల సమస్యల వల్ల కలుగు నష్టాలను వాటిని నివారించుకొనుటకు తీసుకోవాల్సిన తగు చర్యలను పూర్తిగా వివరించారు. ఈ వైద్య శిబిరం నందు దంతాల వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలకు దంతాల పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు చికిత్స విధానాలను వివరించారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు ఉచిత వైద్యం తో పాటు ఉచిత న్యాయ సలహా శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ న్యాయ సలహా శిబిరం నందు ప్రముఖ న్యాయవాది సిహెచ్ సిద్ధిరాములు పాల్గొన్నారు. లాయర్ గ్రామ ప్రజలకు వారికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని అవసరమైన వారికి తీసుకోవలసిన న్యాయపరమైన సలహాలు మరియు సూచనలను వివరించారు. ఈ వైద్య శిబిరంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ పోతుల కృష్ణ, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్ , ఎంపీటీసీ పాశం శివానంద్, గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మగాని నరసింహ గౌడ్ మరియు గ్రామ పెద్దలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కేతేపల్లి, ఆగస్టు 13,(మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని ఉప్పల పహాడ్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్, డ్రైనేజి పనులకు ఆదివారం శంకుస్థాన చేసి, వైకుంఠధామాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ...సీఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా మారిందని కొనియాడారు.అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించుకొని మూడో సారి బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు,సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభినయ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్13(మనం న్యూస్):** అభినవ యూత్ అసోసియేషన్ అధ్యరంలో మున్సిపల్ కేంద్రం లోని నిరుపేద చేనేత కుటుంబం లో నివసిస్తున్న వాలందాస్ గోవర్ధన్ గత కొద్దిరోజులుగా గొంతు కాన్సర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు,ఆసుప్రతి చికిత్స కోసం అభినవ యూత్ అధర్యంలో మీలాప్ అప్ ద్వారా సేకరించిన 45,429 చెక్కు నీ వారి కుటుంబానికి అందజేయటం జరిగింది,ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ గతంలో కూడా మీలాప్ అప్ ద్వారా పేదరికంలోనా ఉన్న 15 కుటుంబలని మా వంతు సహకారం అందించాము అని తెలియజేస్తూ మాకు సహకరించిన ధాతలందరికి ధన్యవాదలు తెలియచేశారు,ఈ కార్యక్రమం లో యూత్ కార్యదర్శి గంజి నర్సింహా,సహాయకార్యదశి వేముల నరేష్, కోశాధికారి వల్లల బాలరాజ్, సహాయకోశాధికారి కొయ్యడ లింగస్వామి, సభ్యులు సాయికుమార్, ప్రసాద్ లక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 101 యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా వంగూరి బాలకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక**



**భూధాన్ పోచంపల్లి, ఆగస్ట్ 13,(మనం న్యూస్):** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారము స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ ,ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్, కోశాధికారి వంగూరి శివశంకర్, సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు దొడ్డ మోని ఉదయ్ కుమార్, బాలమైసి నవీన్ లను ఏకగ్రీవంగా యూత్ గౌరవ సభ్యులు ,సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన వంగూరి బాలకృష్ణ మాట్లాడుతూ యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , చేరాల విక్రం, వంగూరి రాజ్ కుమార్, పుప్పాల శివ, కస్తూరి అనిల్, అన్నం రాజేష్ ,చిట్టిమల్ల ప్రవీణ్, గునిగంటి శంకర్, ధనమోని శివ,చేరాల నిఖిల్, చేరాల మహేందర్, గాండ్ల సన్నీ, పుప్పాల సతీష్, బాలమైసి అరవింద్, కౌడే రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిర్లా ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్ల పంపిణీ



**గుండాల :** మండలంలోని సుద్దాల గ్రామంలో ఆదివారం రోజున బీర్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లను బీర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గడ్డమీది పాండరి మాట్లాడుతూ బీర్ల ఐలయ్య చేపట్టిన మంచి కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి బడక వెంకన్న నాయని కృష్ణారెడ్డి బత్తిని రవి జంపాల సోమన్న దంతూరి మల్లయ్య మధు జగన్మోహన్ రెడ్డి యాదగిరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు





**భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 13 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం నాడు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రధానాలయంలో స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వయంభూ దర్శనానంతర ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన లో పాల్గొన్నారు. అనంతరం ప్రధానాలయం పరిసరాలను కలియ తిరిగి ఆలయ నిర్మాణాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ యాదాద్రి ఆలయాన్ని సీఎం కేసీఆర్ చాలా అద్భుతంగా పునర్నిర్మాణం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది జర్నలిస్టులని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలలో భాగంగా ఇండ్ల స్థలాలు,కార్పొరేట్ స్థాయిలో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.జర్నలిస్టులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టి రక్షణ కల్పించే విధంగా చట్టాలను రూపొందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా ఫస్యుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, ఆలేరు మండల కార్యదర్శి మహమ్మద్ ఖాసీం, తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్ తదితరులున్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటాం

**- శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనివాస శర్మ**



**నల్గొండ- ఆగస్టు 13 (మనం న్యూస్ ):** శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆద్వర్యంలో ఆదివారం లెప్రసీ హెల్త్ సెంటర్ దుప్పలపల్లి రోడ్, హాస్పిటల్ లో మహిళలకు చీరలు, పండ్లు, నాపకిన్స్ ఆదివారం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షులు సిరి ప్రగడ శ్రీనివాస్ శర్మ, ముఖ్య సలహాదారుడు రుద్రాక్ష నరసింహ, కోశాధికారి సిరిప్రగడ వసంత, మరియు నేవర్సు నీరజ, పులజాల నాగశ్రీ కందాల లక్ష్మి, నేవర్సు శేషగిరి రావు, భూపతి శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి గాదె కిరణ్ కుమార్ శ్రీనివాస చారి రుద్రాక్షి శివ సాయిరాం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూరెళ్ళ- రాఘవపురం గ్రామాల మధ్య భీమ లింగం వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి: ఎండి జహంగీర్



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** కూరెళ్ళ రాఘవాపురం గ్రామాల మధ్య ఉన్న భీమ లింగం కాల్వపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు సిపిఎం ఆధ్వర్యంలో ధ్వంసమైన బ్రిడ్జిని పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 18 నుండి 28 వరకు సుమారుగా 10 రోజుల పాటు కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల బ్రిడ్జి వాగు పై నుండి ప్రతినిత్యం వివిధ పనుల కొరకు మండల కేంద్రానికి వాహనాలు వచ్చే పోయే ప్రయాణికులు ప్రాణాలను చేతిలో పెట్టుకొని వాగు దాటవలన పరిస్థితి దాపురించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల నుండి కనీస స్పందన కరువైందని అన్నారు. గత సంవత్సరం జూలై మాసంలో కురిసిన వర్షాల వల్ల ఈ బ్రిడ్జి పూర్తిగా ద్వసం అయిన సందర్భంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని, రెండు గ్రామాల రైతులు బావుల కాడికి పోవడానికి, ప్రయాణికులు రాకపోకలకు కూడా చాలా ఇబ్బందిగా ఉంది అని, అవతలకి వెళ్లాలంటే తిమ్మాపురం నుండి ఆరూర్ నరసాపురం మరియు రాఘవాపురం రావాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తంచేశారు. కూరెళ్ళ రాఘవపురం గ్రామాల మధ్య ఉన్న కాలువ పై హై లెవెల్ బిడ్జి నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు భాషా బోయిన బుగ్గయ్య, బండ బీరయ్య, అవనగంటి సోమయ్య, భాషబోయిన ఐలయ్య, నార్కపల్లి ముత్తయ్య, బుర్ర రాములు, ఉప్పల నరసయ్య, కన్నబోయిన ఐలయ్య, బుర్ర వీరమ్మ, సుధగాని కమల్ మరియు వడ్లకొండ రితీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు అండగా కస్తూరి ఫౌండేషన్

- కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రెండు సంవత్సరాల వరకు మూడు వేల ఆర్థికసాయం
- అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.5 వేల ఆర్థికసాయం, బియ్యం అందజేత



**దామరచర్ల, ఆగస్టు 13 (మనం న్యూస్):** దేశానికి వెన్నుముక అయిన రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది నుండి నూతనంగా చేయూత కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మెండే వెంకట్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వాచ్యాతండ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్న రెండు కౌలురైతు కుటుంబాలకు అన్నపూర్ణ సేవా సమితి సూచనతో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మెండే వెంకట్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన శ్రీ చరణ్ తను కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్న సమయంలో, పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆయన కస్తూరి ఫౌండేషన్ పేరుతో ఒక సేవ సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు, పాఠశాలల మరమ్మతుల కోసం చేయూతనిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా మొదటగా దామరచర్ల మండలం వాచ్యా తండ గ్రామంలోని కౌలు రైతులు అయిన రామావతు లచ్చు, ధరావత్ చంద్రులు మృతి చెందిన విషయాన్ని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శ్రీకాంత్ కస్తూరి ఫౌండేషన్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించిన కస్తూరి శ్రీ చరణ్ వారి కుటుంబ సభ్యులు అయిన రామావత్ పూరి, ధరావత్ నాగులకు రెండు సంవత్సరాల పాటుగా ప్రతి నెల 3 వేల రూపాయల చొప్పున అందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఇకనుండి కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతన్నలను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి చేయూతనివ్వడం, నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చిన కస్తూరి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కస్తూరి ఫౌండేషన్ సహకారంతో తమ అన్నపూర్ణ సేవా సమితి రానున్న రోజుల్లో విస్తృతమైన సేవా కార్యక్రమాలను చేస్తామన్నారు. వాచ్యా తండా ఎంపీటీసీ లావురి లక్కీ సింగ్ మాట్లాడుతూ తమ గ్రామంలోని రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన కస్తూరి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్నపూర్ణ సేవా సమితి సేవా అధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి చెక్కుల రూపంలో రూ. 5 వేలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తేజ నాయక్, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తిరుమలేష్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు చెన్నూరి రవికుమార్, వాచ్యా తండా యూత్ సభ్యులు బాలకోటి, బాలాజీ, రవి, రమేష్ ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

-ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు
-ఎస్.ఐ హరిబాబు

**అడవిదేవులపల్లి, ఆగస్టు 13, (మనం న్యూస్ ):** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అడవిదేవులపల్లి ఎస్. ఐ హరిబాబు హెచ్చరించారు. ఆదివారం ఉదయం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. అనుముల నుఊడి మండలంలోని బంగారం కుంట తండా కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక లోడ్‌తో తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని విచారి0చారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించి ట్రాక్టర్ ను అడవిదేవులపల్లి స్థానిక పోలిస్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ సంపంగి నరసింహ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్, భాజపా నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీబీ చైర్మన్ మరియు టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీబీ చైర్మన్ మరియు టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి అని, దేశానికి ఆదర్శంగా మన రాష్టాన్ని తీర్చి దిద్దిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు వార్డు మెంబర్ బట్టు గంగమ్మ, బొంత రవి, బొంత మల్లేష్, శ్యామల రమేష్, బట్టు సైదులు, తొలిపునూరి గోపాల కృష్ణ, బొంత లక్ష్మయ్య, నోముల లక్ష్మీ నర్సింహారెడ్డి, శ్యామల జగదీష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు కొమిరెల్లి నర్సిరెడ్డి , మండల పార్టీ ఉపాధ్యక్షులు గొట్టేటి శ్రీనివాస్, పాల సంఘం చైర్మన్ తుమ్మల నర్సిరెడ్డి, నాయకులు తుమ్మల పెద్ద నర్సిరెడ్డి, కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** మండలంలోని పారుపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఆదివారం పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని పారుపల్లి గ్రామంలో బొడ్డు మహేష్ రూ.45,000చెక్కును, సారగండ్ల గూడెం గ్రామానికి చెందిన సారగండ్ల నర్సయ్య రూ.37500చెక్కును బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పారుపల్లి సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి సుంకరి పరుశురాములు, వెంకట్ రెడ్డి, పోతుగంటి అంజయ్య, పడకంటి వెంకటయ్య, పోతుగంటి లక్ష్మీ నారాయణ, పోలేపాక మధు, ఐలేని సోమిరెడ్డి, చెవ్వ వెంకటయ్య, పోలేపాక కుమార్, కోమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** వై ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన ఇర్రి బాలరాజు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు అని తెలుసుకొని వాళ్ళ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా పది వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఖప్రాయపల్లి పల్లెర్ల మొదుబావిగూడెం, టి. రేపాక, ఉప్పలపహడ్ గ్రామాల్లో బిజెపి పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం కోసం ముఖ్య నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్ ,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బి.జె.పి సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య , బొట్టు కిష్టయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లోజు శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి గౌడ్, కల్లెం రవీందర్ గౌడ్, జిల్లా మహిళ మెర్చా కార్యదర్శి గుర్రం చైతన్య , మండల కిసాన్ మెర్చా అధ్యక్షులు సోలిపురం నర్సింహ్మా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిక్క పరుషరాములు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోడి మణికాంత్ గౌడ్ బూత్ అధ్యక్షులు గాదగాని క్రిష్ణ మూర్తి గౌడ్, బబ్బూరి వీరస్వామి, కడగంచి కిరణ్, పొడుగు వెంకటేశం, ఎదుల్ల మల్లారెడ్డి , లోడి బద్రీ గౌడ్ నాయకులు, కొంగరి రాజు లోడి వెంకన్న, పాలెం నర్సింహ్మా రావు బొగ పెంటప్ప, గంధమల్ల శ్రీనివాస్ గౌడ్, అల్లోజు బిక్షమాచారి, కట్టెకోల బంధయ్య , నాతి క్రిష్ణ గౌడ్ గారు, బండ నరేందర్, బబ్బూరి మల్లేష్ గౌడ్ కడగంచి నవీన్ లోడి వెంకన్న గౌడ్, చింతల నవీన్, లోడి ఆనంద్ గౌడ్, కట్టెకొల నరేష్, లోడి అంజనేయులు, పిల్లలమర్రి సందీప్, బండ శివ, లోడి కుమార్, పిక్క మహేందర్, లోడి మధు, నోముల కిరణ్, లోడి గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బతుకు బండి సాగెదెలా...?

(మొదటిపేజీ తరువాయి)

రాణించి కుటుంబాన్ని నెట్టు కొద్దామంటే అధిక అద్దెలతో జీవనం సాగిస్తున్న మధ్య తరగతి బతుకులు ఎంతో కొంత సంపాదిస్తున్న కుటుంబఖర్చుల కే సరిపోక భారముగా కాలాన్ని వెల్లదిస్తూ అప్పుల పాలు అవుతున్నారు.దింతో ఇలా మిగలని సంపాదనతోవారి జీవితాలు అమోగ్య%శీ%ముగా మారాయి. ....

ముఖ్యంగా రోజురోజుకీ నిత్యావసరాల ధరల పెరుగుదల మధ్య తరగతి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోంది. అన్ని రకాల నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. అయితే మధ్య తరగతి ప్రజల ఆదాయాల్లో మాత్రం మార్పు లేకపోవడంతో బడ్జెట్ పూర్తిగా తలకిందులవుతోంది. చేస్తున్న పనికి వస్తున్న ఆదాయం,కనీస నెలవారీ వేతనాలు సరిపోక స తమతమవుతున్నారు. ఇదే సమయంలో బడ్జెట్‌కు మించిన ఖర్చులు అవుతుండటంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్న ఆవేదన మధ్య తరగతి వర్గాల నుంచి వినిపిస్తుంది.మరోవైపు పిల్లల చదువులు కూడా ఈ కుటుంబాలపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రభుత్వం చేయూతనిస్తున్నా.. ధరలు మాత్రం అదుపులోకి రాకుండా రోజురోజుకీ కొండెక్కుతుండటంతో మధ్య తరగతి కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నాయి. ఒకవైపు నిత్యావసరాల పెరుగుదల, మరోవైపు స్కూలు, కళాశాలల ఫీజుల భారం తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని తలకిందులు చేస్తున్నాయి. ఎంత పొదుపుగా జీవనం సాగించాలని ప్రయత్నాలు చేస్తున్నా పెరుగుతున్న ఖర్చులు వారి జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కొన్ని కుటుంబాలు తమ వ్యక్తిగత అవసరాలను, వినోదాలు ఇతర ఫంక్షన్లకు దూరంగా ఉండే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో కొంత కరోనాసమయంలో కూడా మధ్య తరగతి వర్గాల జీవనంపై మరింత ఒత్తిడిని తీసుకువచ్చింది. వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినడం, ఉపాధి సక్రమంగా లేకుండా పోవడం కూడా మధ్య తరగతి వర్గాల జీవనాన్ని దెబ్బతీసింది.పల్లెలలో గత కొన్ని సంవత్సరంల నుఁడి వ్యవసాయం లాభసాటిగా లేక పోవడం తో వ్యాపారాలు మందగించాయి దీనితో చాలా వరకు కొన్ని మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక పరిస్థితితులా దృష్ట్యా పల్లెల నుఁడి పట్టణాలు, బస్తీలకు వలస వెళ్లాయి అక్కడి





ప్రస్తుత పరిస్థితితులలో మధ్య తరగతి కుటుంబాల్లో భార్యాభర్తలు ఇద్దరూ శ్రమిస్తున్నా జీవితం మాత్రం సాఫీగా సాగని పరిస్థితి నెలకొంది. ఇంకొకవైపు విద్యుత్, బస్ ఛార్జీలు, పెట్రోల్, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో మధ్య తరగతి బతుకుబండి కష్టాల్లో పడింది. రెండేళ్ల క్రితం ఉన్న ధరలతో పోలిస్తే ఇప్పుడు ఆ ధరలు రెట్టింపు స్థాయికి చేరడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. నాడు ఉన్న ధరలను పరిశీలిస్తే లీటర్ పెట్రోల్ రూ. 83 ఉంటే.. ఇప్పుడు రూ. 110కి చేరింది. ఇక వంటగ్యాస్ సిలిండర్ రూ. 600 ఉండగా.. అది ఇప్పుడు రూ. 1200కు, కందిపప్పు రూ. 80 నుంచి రూ. 130కు, చింతపండు రూ. 160 నుంచి రూ. 280కు, వంటనూనె రూ. 95 నుంచి రూ. 160కు చేరగా విద్యుత్ ఛార్జీలు కూడా దాదాపు రెట్టింపైన పరిస్థితి కనిపిస్తుంది. ఇవన్నీ గమనిస్తే ఒక్కొక్క మధ్య తరగతి కుటుంబంపై రూ. 5 వేల నుంచి రూ. 8 వేల వరకు అదనపు భారం కేవలం నిత్యావసరాల పైనే పడుతుందంటే ఇక స్కూల్ ఫీజులు, ఇతర ఖర్చులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.సామాన్యుల పై భారం మోపకుండ ప్రభుత్వాలు నియంత్రణ చేస్తే కో%శీ%తయినా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉపసయం కలుగుతుందని వారి భావన.

పట్టణ ప్రాంతాల్లో నివసించే మధ్య తరగతి వర్గాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి పరిస్థితి కొద్దిగా నయంగా చెప్పుకోవచ్చు. ధరలు, ఛార్జీల పెరుగుదల అందరికీ వర్తించినప్పటికీ పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉండే మధ్య తరగతి వర్గాలకు అద్దెల భారం అధికంగా ఉంది. చిన్న కుటుంబంతో నివాసం ఉండాలంటే కనీసం రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. అంతేకాకుండా ప్రతి ఏడాది పది నుంచి 20 శాతం వరకు ఇంటి యజమానులు అద్దె పెంచుతూ వస్తుండటం కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.గడిచిన రెండేళ్లుగా ధరల్లో ఇంత వ్యత్యాసం ఉంటే తమ వేతనాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదన్న ఆవేదన మధ్య తరగతి వర్గాల నుంచి వినిపిస్తోంది. . ముఖ్యంగా కరోనాతో అనేక రంగాలు దెబ్బతినడం వల్ల ఉపాధి దొరకడమే కష్టంగా మారిందని ఇంక వేతనాల పెరుగుదల ఎలా ఉంటుందన్న ప్రశ్న మధ్య తరగతి కుటుంబాల నుంచి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ధరల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపడితే కొంతైనా ఉపశమనం తమకు లభిస్తుందన్న ఆశాభావం మధ్య తరగతి కుటుంబాల నుంచి వ్యక్తమవుతోంది.

# గత స్మృతులను తలుచుకుంటూ...

## - పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!



**మిర్యాలగూడ ఆగస్టు 13 (మనం న్యూస్) :** గత స్మృతులను నెమరువేస్తూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని స్థానిక శ్రీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.సాకేత జూనియర్ కళాశాల కామర్స్ బ్యాచ్ ( సి ఇ సి ) 2002-03, శాంతినికేతన్ డిగ్రీ కాలేజ్ బి కామ్ 2003- 2005 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో పనిచేస్తున్న వారు కొందరు కాగా మరికొందరు వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. వారంతా ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను, అల్లర్లను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, సమన్వయకర్త కోళ్ల శ్రీనివాస్ ఇతర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది. నిర్వాహకులు కోడిరెక్క నాగేందర్ , రామా నాయక్ , ఉబ్బపెల్లి సైదులు , మజాస్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

## సహచరులతో పార్టీలో చేరిన వైట్ రిడ్జ్ గ్రూప్ ఆఫ్ హొటల్స్ చైర్మన్ సారగండ్ల నరేష్..



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 13 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం సారగండ్ల గూడెం గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి. సారగండ్ల నరేష్ పార్టీ లో చేరి వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ లోకి చేర్చారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కు గ్రామస్థులు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు. సారగండ్ల నరేష్ గ్రామ నాయకులు కలిసి బీర్ల ఐలయ్యను గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, మండల సినియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని విభాగాల అధ్యక్షులు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# తాటిపాములలో బోనాలు

**తిరుమలగిరి, ఆగస్టు13 (మనం న్యూస్):**



మండలంలోని తాటిపాములగ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ఆదివారం ప్రజలు ఘనంగా బోనాలు సవ ర్పించారు. ముందుగా డప్పు చప్పులతో పలహారం శ్రీఆంజనేయస్వామి ఆలయం, ముత్యాలమ్మ ఆలయం చుట్టూ తిప్పారు. హలోహర బండ్లను గ్రామ ప్రజలు గుంపులు, గుంపులుగా తిలకించారు.